క్లుప్తంగా

విద్యార్థులు చదువులో రాణించాలి

నాగోలు: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం నాగోలు డివిజన్ జైపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తన సొంత ఖర్చుతో 150 మంది విద్యార్థులకు బెల్ట్, టై, ఐడీ కార్డులు అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాల పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ యూత్ అధ్యక్షుడు కట్ట రవికుమార్, ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నాగోలు: సన్ షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్స్ సహకారంతో మంగళవారం కొత్తపేట మహిళా భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎల్‌బీనగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వజీర్ ప్రకాష్ గౌడ్ హాజరై రక్తదానం చేసిన యువతను అభినందించారు. సన్ షైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు నేమూరి శరత్ గౌడ్, ప్రతినిధులు ఏడుకొండలు, రమేష్, నాగిరెడ్డి, పగిల శివ, గౌరవ్ పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ సీఐకి ప్రతిభా పురస్కారం



మంత్రి సబితారెడ్డి నుంచి పురస్కారం అందుకున్న సీఐ అంజిరెడ్డి

నాగోలు: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ అంజిరెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి, కానిస్టేబుల్ యాదగిరిలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రతిభా పురస్కారాలు వరించాయి. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నారు.

ఫ్రీడం ఫైటర్ ఫ్యామిలీ పెన్షనర్‌కు సత్కారం



అనసూయను సత్కరిస్తున్న కెనరా బ్యాంక్ సిబ్బంది

వనస్థలిపురం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వనస్థలిపురంలోని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు దివంగత ఎం.మల్లయ్య సతీమణి అనసూయను సత్కరించారు. తమ బ్యాంక్‌లో ఫ్రీడం ఫైటర్ ఫ్యామిలీ పెన్షనర్ అయిన అనసూయను సత్కరించడం తమకు గర్వంగా ఉందని బ్యాంక్ సీనియర్ మేనేజర్ అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తెలంగాణ సమాజ కాంగ్రెస్- దళిత సంఘీభావ సభ

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ సమాజ కాంగ్రెస్–దళిత సంఘీభావ సభ బుధవారం ఉదయం 11 గంటలకు కొత్తపేట బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహిస్తామని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కిన్నెర సిద్దార్థ తెలిపారు. మంగళవారం కొత్తపేటలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి బీసీని ముఖ్యమంత్రిని చేయడం ద్వారా దళితుల సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని తెలంగాణ దళిత సమాజం భావిస్తోందని, అందులో భాగంగానే బీసీని సీఎంగా చేస్తామన్నారు. ఈ సందర్భంగా సంఘీభావ సభ కరపత్రాన్ని విడుదల చేశారు. పార్టీ నాయకులు అనికేష్, శ్రీను, వాలి పుష్పలత, రాపోలు సురేష్, అనిత, నాగమణి పాల్గొన్నారు.

నవయుగ యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్దాల శ్రీధర్, సభ్యులుగా భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, బాలప్ప, దామోదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగదీష్, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్, వంశీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షుడు కాణాలకేమాద్రి పాల్గొన్నారు.

మేరా భారత్ మహాన్

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఎల్‌బీనగర్/మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జాతీయ పతాకం రెపరెపలాడింది. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తమ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో జాతీయ జండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, లయన్స్ క్లబ్‌లు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోను, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లోను స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సమరయోధుల వేషధారణలో అలరించారు. విద్యార్థుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.– ఎల్బీనగర్/దిల్‌సుఖ్‌నగర్ జోన్ల బృందం



కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతి ఉన్నత పాఠశాలలో..



హయత్‌నగర్ మెగాసిటీ స్కూల్‌లో..



గడ్డిఅన్నారంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



గడ్డిఅన్నారంలో.. ఎమ్మెల్యే అహ్మద్ బలాల, గౌడ సంఘం నేతలు



శ్రీరాంనగర్ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేసిన కాలనీ అధ్యక్షుడు వి.రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి రమావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు



హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీలో .. కాలనీ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీనివాసరావు



మన్సూరాబాద్ చౌరస్తాలో .. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



ఆర్టీసీ కాలనీ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో.. గౌరవ అధ్యక్షుడు తీగుళ్ల యాదగిరి తదితరులు



దిల్‌సుఖ్‌నగర్ భాష్యం స్కూల్‌లో...



దిల్‌సుఖ్‌నగర్‌లో.. కాంగ్రెస్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డి



పతాకావిష్కరణలో... గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి తదితరులు



వార్డు కార్యాలయంలో ... చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా



ఆర్‌కేపురంలో .. కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు



జైపురి కాలనీలోని భాగ్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో...



హయత్‌నగర్ ప్రభుత్వ జడ్పీ స్కూల్‌లో.. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తదితరులు



ప్లాట్‌ఫాం-65 దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ



బీఎన్ రెడ్డిలో.. కాంగ్రెస్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



పతాకావిష్కరణలో .. నాగోలు కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్



జెండాను ఎగురవేస్తున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్



పతాకావిష్కరణ చేస్తున్న చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి



పతాకావిష్కరణలో పాల్గొన్న బీఎన్‌రెడ్డినగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



నాగోలు ఆర్‌టీఓ కార్యాలయంలో ఆర్‌టీఓ సురేష్‌రెడ్డి



వనస్థలిపురంలో.. ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



కొత్తపేటలో మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



హస్తినాపురంలో ... కార్పొరేటర్ సుజాతానాయక్



దిల్‌సుఖ్‌నగర్‌లో.. బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లేష్‌యాదవ్ తదితరులు



మూసారంబాగ్ గ్రంథాలయంలో.. కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. మాజీ కార్పొరేటర్ సునరితాఅజిత్‌రెడ్డి



శాలివాహననగర్‌లోని సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థుల విన్యాసం



కుర్మగూడలో జెండా ఎగురవేస్తున్న మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్



కల్యాణ్‌నగర్‌లో... లింగాల హరిగౌడ్



చాదర్‌ఘాట్‌లోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో.. చైర్మన్ వాసుదేవరెడ్డి



సైదాబాద్‌లో జెండా వందనం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి



వాకింగ్ పోటీ విన్నర్ విజయ్‌కుమార్‌కు బహుమతి అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి



గడ్డిఅన్నారం నారాయణ స్కూల్‌లో.. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్

శ్రీకాంత్‌చారికి ఘన నివాళి

మన్సూరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి జయంతిని ఎల్‌బీనగర్‌లోని ప్రాంతాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్‌లోని శ్రీకాంత్‌చారి విగ్రహానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రాంమ్మోహన్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్‌చారి ప్రాణత్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నిటికీ మరచిపోరని అన్నారు.



శ్రీకాంత్‌చారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సామ రంగారెడ్డి, ముద్దగౌని రాంమ్మోహన్‌గౌడ్

ఆదివాసీల జీవనశైలిపై ఫొటోగ్యాలరీ



సైదాబాద్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చంపాపేటలోని శ్రీత్రివేణి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ప్రముఖ ఫొటోగ్రాఫర్ సతీష్‌లాల్ అంధేకర్ చిత్రీకరించిన ఆదివాసీల ఫొటోగ్యాలరీని పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ఫొటో గ్యాలరీ ఆదివాసీల జీవనశైలిని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, తమ పాఠశాల పూర్వ విద్యార్థి సతీష్‌లాల్ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌గా ఆదివాసీల డాక్యుమెంటరీ తీసి ఇటీవలే రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకోవడం అభినందనీయమన్నారు.

అన్నదానం

నాగోలు: శాంతి స్వయంసేవ సంఘము నాగోల్ అధ్యక్షుడు బద్దం రఘుపతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నాగోలు చౌరస్తాలో పేదలకు పండ్లు, అన్నదానం, వస్త్ర దానం చేశారు. కార్యక్రమాని హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డాక్టర్ బాబు మిరియం, బీఎస్పీ రంగారెడ్డి జిల్లా కోశ పడకల్ మహేష్, నాయకులు యాదయ్య గౌడ్, దశరథ్ గౌడ్, సంతోష్ కుమార్, దుర్గాప్రసాద్, ధనుంజయ్ గౌడ్, కట్ట ఈశ్వరయ్య ఇందిరాల రమేష్ గౌడ్, బద్దం మహేందర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

నాగోలు: ఆర్థిక సమస్యలతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్‌బీనగర్ పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా, తిరుమలగిరి మండలం, కిత్యాతండాకు చెందిన వాంకుడోతు కిషన్ (37)కు భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గుర్రంగూడలోని ఆదిత్యనగర్‌లో ఉంటూ ఆటో నడుపుకుంటున్నాడు. అనిత తన కుమార్తెను తీసుకుని మంగళవారం ఉదయం తమ స్వగ్రామానికి వెళ్లింది. కిషన్ మధ్యాహ్నం సమయంలో హస్తినాపురం, ఓంకార్‌నగర్ వద్ద ఆటోను రోడ్డుపై ఆపి పురుగు మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి అపస్మారక స్థితిలో ఉన్న కిషన్‌ను చికిత్స నిమిత్తం కామినేని హాస్పిటల్‌కు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అప్పటికే అతను చనిపోయాడని తెలిపారు. ఆర్థిక సమస్యల కారణంగానే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని అనిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.